22

# యేసు మరియు బరబ్బ

*"అతడు బరబ్బను తమకు విడుదల చేయవలెనని జనులు అడుగుకొనునట్లు ప్రధానయాజకులు వారిని ప్రేరేపించిరి" (మార్కు 15:11).*

*“వారందరు – వీనిని చంపివేసి మాకు బరబ్బను విడుదల చేయుమని ఏకగ్రీవముగా కేకలు వేసిరి” (లూకా 23:18).*

యేసును ఏమి చేయవలెనోయను ఎటువంటి సలహా లేకుండానే హేరోదు యేసును పిలాతు నొద్దకు తిరిగి పంపినప్పుడు, పిలాతు తాను పూర్తి ఆధిక్యము నిమిత్తము అత్యాసక్తితో తీవ్రముగా పోటిపడుచుండిన రెండు వ్యతిరిక్తమైన శక్తుల నడుమ చిక్కుబడిపోయినట్లు గ్రహించాడు. ఒక ప్రక్క పిలాతుపై నిందమోపుచుండిన అతని మనస్సాక్షి ఉంది, యేసు నిర్దోషి అని పిలాతు తన వ్యక్తిగత విచారణలో కనుగొన్నాడు. న్యాయమును గూర్చి అతనికుండిన తెలివినిబట్టి, యేసు కేసును కొట్టివేసి ఆయనను విడుదల చేయాలని అతని మనస్సాక్షి కేకలు వేయుచుండినది (యోహాను 18:38). మరొక ప్రక్క *ఆగ్రహముతో నిండియుండిన* అల్లరిమూక ఉండినది. పిలాతు మీదికి దొమ్మిగా వచ్చిన ఈ యూదుల జనసమూహము, సిలువ మరణమునకు తక్కువైన ఏ తీర్పునైనను అంగీకరించుటకు మొండిగా నిరాకరించుచు నిలబడియుండినది. వారు అల్లరితో కూడిన ఆందోళనను సహితము రెచ్చగొట్టుటకు సంసిద్ధులై యుండిరి. ఇరువైపుల నుండి చెవులు గింగురుమనుచు తూట్లుపడునట్లు వినబడుచుండిన కేకల వలన ఇబ్బందిపడుచు, పిలాతు మనస్సు అటుతరువాత ఏమి చేయవలెనోయను ప్రశ్నతో గిరగిర తిరుగుచుండినది.

పిలాతు తన యెదుట నుండిన ఎంపికల బలాబలాలను సరితూయుచుండగా, వారి ప్రాచీన వాడుకను అమలుచేయవలెనని యూదులు ఆయనపై గావుకేకలు పెట్టారు (మార్కు 15:8 చూడుము). వారు, “పస్కా పండుగ సమయములో మీరు ఒక ఖైదీని విడుదల చేయవలెనని సెలవిచ్చు వాడుక మాకు కలదన్నారు. అయితే అదెవరైయుందురు?” పిలాతు మనస్సు టక్కున వెలుగునట్లు ఈ నివేదన ఆతని తలంపులకు ప్రోత్సాహమిచ్చి యుండును. “నా సందిగ్ధావస్థకు వారి నివేదన పరిష్కారమై యుండగలదు” అని తనలో తాను అనుకొన్నాడు. గనుక వెంటనే తన వ్యక్తిగత చర్చనీయాంశమును పస్కా పండుగ వాడుకను జతచేశాడు. “నేను యేసును అత్యంత అప్రతిష్ఠాపూర్వకమైన మా నేరస్థుని ప్రక్కలో, మా యొద్ద నున్న ఘోరాతి ఘోరమైన ఒక నేరస్థుని ప్రక్కలో, నిలబెట్టి ఇద్దరిలో ఎవరిని విడుదల చేయవలెనో యూదులను అడుగుదును. ఖచ్చితముగా, వారు యేసునే విడుదల చేయుమని ఆడుగుదురు” అని ఆలోచించాడు. ఈ దృశ్య వివరణను ఇచ్చుటలో, పిలాతు రెండు లక్ష్యములను సాధించవలెనని ఆశించాడు. మొదటిగా, “ప్రసిద్ధుడైన ఒక ఖైదీ ప్రక్కలో” యేసును నిలువబెట్టుట (మత్తయి 27:16), యేసు ఒక నేరస్థుడని ఆయన అంగీకరించుచున్నాడని యూదులకు అగుపించునట్లు చేయుట వారిని సంతృప్తిపరచవచ్చును. రెండవదిగా, యేసు విడుదల చేయబడినప్పుడు, సంకల్పింబడిన ఈ పరిస్థితిలో, కొంత మేరకు న్యాయము చేయబడినప్పుడు, సంకల్పించబడిన ఈ పరిస్థితిలో సహితము, కొంత మేరకు న్యాయము చేకూర్చబడినట్లువుతుంది; అప్పుడు కలత చెందిన పిలాతు నిరీక్షించుచుండెను. ఆయన యూదులను శాంతింపజేయుట మరియు తన కొరకు పై అధికారుల అనుగ్రహము సంపాదించుకొనుట అను రేఖకు మధ్యలో నడుచుచుండెను.

ఆయన బరబ్బ అనునతనిని, రోమా ప్రభుత్వమునకు వ్యతిరేకముగా జరిగిన తిరుగుబాటులో ఒక నాయకుడై యుండినవానిని, ఇతర విప్లవకారులతో కూడ చెరసాలలో

ఉంచబడినవానిని, ఒక నేరస్థునిగా ఎన్నుకొన్నాడు. అధికారమును హస్తగతం చేసుకోవటానికి ఆకస్మిక దౌర్జన్యపూరిత తిరుగుబాటును నడిపించాడు, అప్పుడు కొందరు ప్రజలు చంపబడ్డారు. కాబట్టి, అతడు ఒక విప్లవకారుడని మాత్రమే గాక, ఒక నరహంతకుడుగా కూడా నేరస్థుడని నిర్ధారింపబడ్డాడు. “అధికారుల నెదిరించి, కలహములో నరహత్య చేసినవారితో కూడ బంధింపబడియుండిన బరబ్బ అను ఒకడుండెను” అని మార్కు అతని గూర్చి వ్రాశాడు (మార్కు 15:7). అతని పేరు “ఒక తండ్రి కుమారుడు” అని అర్థమిచ్చుచున్నదని స్పష్టమగుచున్నది. అతడు ఆ సమయంలో పిలాతు పాలన క్రింద నుండిన చెరసాలలో బంధింపబడిన ఖైదీలందరిలోను ఘోరాతిఘోరమైన నేరస్థుడై యుంటాడు.

ప్రధానయాజకులు మరియు ప్రజల పెద్దలు యేసును దోషియని నిర్ధారించవలెనని పన్నుగడలు పన్నుటకును ఒకరితో నొకరు సమ్మతించుటకును కొనసాగించగలుగునట్లు పిలాతు న్యాయస్థాన గది ముందర ఉండిన చలువరాళ్లు పరచిన చప్టాను విడిచి అందుకు అనువైన మరొక చోటికి వెళ్లిపోయారని స్పష్టమగుచున్నది. గనుక విడుదల చేయబడుటకు వారు కోరుకొను నేరస్థుని ఎన్నుకొనుటకు వారు తన యొద్దకు రావలెనని పిలాతు చెప్పి పంపించాడు. వారు వచ్చినప్పుడు, గంభీరమైన ప్రాముఖ్యతను కలిగియుండిన ఇద్దరిలో ఎవరు? అను ఎంపిక ప్రశ్నను వారి ముందుంచాడు: “నేనెవనిని విడుదలచేయవలెనని మీరు కోరుచున్నారు? బరబ్బనా లేక క్రీస్తనబడిన యేసునా?” (మత్తయి 27:17, 18). వారు “బరబ్బనే” అని కేకలు వేశారు (మత్తయి 27:21బి). పిలాతు మళ్లీ మొదటికే వచ్చాడు. వారు బరబ్బను విడుదల చేయుమనుట ఆయనకు దిగ్భ్రాంతి కలిగించి మరింత పెద్ద ఇరకాటంలోకి నెట్టివేసింది. అంతకంతకు వేగవంతంగా అధికమౌచుండిన ఉద్రిక్త పరిస్థితి గూర్చి యోచిస్తూ, ఆయన తన న్యాయస్థాన ఆసనముపై ఆసీనుడగుచుండగా, ఈ యేసును గూర్చి ఆమె కలలో మిక్కిలి కలతచెందినదని ఆయన భార్య ఆయనకు ఒక వర్తమానము పంపించినది. మత్తయి సువార్త ప్రకారము, ఆమె పంపిన వర్తమానము ఇలా ఉన్నది, “నీవు ఆ నీతిమంతుని జోలికి పోవద్దు; ఈ ప్రొద్దు ఆయనను గూర్చి నేను కలలో మిక్కిలి బాధపడితిని” (మత్తయి 27:19). ఆమె మాటలు పిలాతు యొక్క మనోవ్యథను అధికంచేశాయే గాని కొంచమైనా తగ్గించలేదు.

పిలాతు అంతకు మునుపు అడిగిన “నేరస్థులిద్దరిలో ఎవరిని విడుదలచేయవలెను?” అను ఎంపికప్రశ్ననే మరలా అడుగునని బహుశ ఎదురుచూస్తు కాబోలు, ప్రధానయాజకులు ప్రజల సమూహంలోనికి చొచ్చుకపోయి బరబ్బనే విడుదల చేయాలని అందరూ బిగ్గరగా కేకలువేయునట్లు ప్రతి ఒక్కరినీ ప్రోత్సాహించారు. “అతడు బరబ్బను తమకు విడుదల చేయవలెనని జనులు అడుగుకొనునట్లు ప్రధానయాజకులు వారిని ప్రేరేపించిరి” అని మార్కు వ్రాస్తున్నాడు (మార్కు 15:11). పిలాతు రెండవ సారి అడిగినప్పుడు, వారు యింకా ఎక్కువ సూటియైన సమాధానం ఇవ్వాలని కోరాడు. పిలాతు, “ఆలాగైతే యూదుల రాజని మీరు చెప్పువాని నేనేమి చేయుదునని మరల వారి నడిగెను” అనియు, “వారు – ‘వానిని సిలువవేయుము!’ అని మరల కేకలు వేసిరి” అనియు మార్కు వ్రాస్తున్నాడు (మార్కు 15:12, 13). ఇలా చేయడము ద్వారా పిలాతు మెల్లగా సింహము నోట్లో తలదూర్చి దానిని వెనక్కి తీసుకొనగల బలములేని పరిస్థితిలోనికి జారిపోయినట్లయ్యింది. కాబట్టి, మూలుగుచుండిన స్వరముతో, “ఎందుకు? అతడే దుష్కార్యము చేసెను?” అంటూ ప్రతినిందచేయు చివరి ప్రత్యుత్తరమునిచ్చాడు. కానీ అతనిజవాబు జనసమూహమంతా ఒక్కసారి, “వానిని

సిలువవేయుము!” అని బిగ్గరగా అరచిన కేకల నడుమ అణగారిపోయింది (మార్కు 15:14). ఇదైనతరువాత “పిలాతు గూర్చి చేయబడిన అత్యంత దుఃఖకరమైన వ్యాఖ్యానమును మనము చదువుదుము. పిలాతు జనసమూహమును సంతోషపెట్టుటకు మనస్సుగలవాడై వారికి బరబ్బను విడుదలచేసి, యేసును కొరడాలతో కొట్టించి సిలువవేయ నప్పగించెను” అని మార్కు వ్రాస్తున్నాడు (మార్కు 5:15).

మన ప్రభువుకు తీర్చబడిన తీర్పులు మరియు ఆయన అనుభవించిన శ్రమల ప్రతి కోణము ఆయన మరణము మరియు మన రక్షణకు సంబంధించిన దాని భావమును గూర్చి అదనపు పరిజ్ఞానమును సమకూర్చుచున్నవి. ఆయనను బరబ్బ ప్రక్కలో నిలువబెట్టి ఇద్దరిలో ఎవరిని విడుదల చేయవలెనో ఎంపిక చేసుకొనుమని చెప్పుట ద్వారా యేసు కేసును కొట్టివేయుటకు పిలాతు యత్నము సహితము మన కొరకు గంభీరమైన అంతర్భావములను కలిగియున్నది.

*మొదటిదిగా, – ఆరంభము నుండి అంతమయ్యేదనుక – యేసు మరణము ఇతరులకు ఉద్దేశింపబడిన ఒక ప్రత్యామ్నాయమరణమై యుండినదని స్పష్టంగా గోచరించుచున్నది.* అతడు సిలువపై మరణించాల్సిన స్థానములో యేసు మరణించునని బరబ్బ గ్రహించాడు. ముగ్గురు కొరకు మూడు సిలువలు సిద్ధము చేయబడ్డాయి; వీరిలో బరబ్బ ఘోరాతిఘోరమైన నేరస్థుడైయుంటాడు. సిలువపై మరణించుటకే వాడు బయలుదేరాడు. అతడు మన మనస్సుల్లో ఊహించుకొనగల అత్యధిక గగుర్పాటు కలిగించు మరణమును అనుభవించాల్సి యుండెను; కానీ యూదులకుండిన ఒక వాడుకనుబట్టి, బరబ్బ అనుభవించాల్సిన మరణమును, యేసు అనుభవించాడు.

*రెండవదిగా, దైవికమైన ప్రవచనమునకు పొందికయై యుండునట్లు, యేసు “అతిక్రమము చేయువారిలో ఎంచబడినవాడాయెను” (యెషయా 53:12బి).* క్రొత్త నిబంధన రోజులకు బహు కాలము ముందే, ఈ శ్రమనొందు సేవకుడు అవినీతిపరుల నడుమ మరణించునని యెషయా తన ప్రవచనాత్మక “సేవకుడు” సంబంధించిన వాక్యభాగములలో బయలుపర్చాడు. ఈ ప్రవచనము చెప్పుకోదగిన రీతిలో నెరవేరుచున్నట్లు యేసు ఇవ్విధంగా ఇద్దరు నేరస్తుల నడుమ మరణించాడు. ఒక విప్లవకారుని ప్రక్కలో నిలువబెట్టబడిన ఈయన ఇద్దరు దొంగల నడుమ మరణించునట్లు అప్పగింపబడ్డాడు. ఈ విషయం బరబ్బకు తెలియదు, యేసుతో కూడా మరణించిన ఇద్దరు దొంగలకు తెలియదు. కానీ యేసు మరణము గూర్చి పరిశుద్ధాత్మ ప్రవచించిన ప్రవచనము నెరవేర్పును సంపూర్తి చేయుటకు వారు భాగస్థులగుచుండిరి.

*మూడవదిగా, యేసు తన జీవితము, తీర్పులు, మరియు తన సిలువ మరణము – వీటన్నిటియందును నిర్దోషి యని నిరంతరము ప్రకటించబడ్డాడు.* ఆయన నిజముగా దేవుని నిర్దోషియైన కుమారుడై యుండెను. ఆయన యేసులో ఏ దోషమును కనుగొనలేదని పిలాతు ప్రధాన యాజకులతో ముమ్మారు చెప్పాడు. యేసును గూర్చి ఎటువంటి శిక్షావిధింపు లేకుండానే హేరోదు యేసును పిలాతు నొద్దకు తిరిగి పంపించాడు. ఆయన జీవితము మరియు పరిచర్య కాలములో, ఎవరును యేసులో ఎటువంటి పాపమునైనను కనుగొనలేకపోయారు. అన్యాయమైన, కల్పితమైన ఈ తీర్పుల సమయములో సహితము, దోషమును ఎటువంటి మచ్చయైనను యేసులో లేకుండెను. ఆయన దేవుని నిష్కళంకమైన గొఱ్ఱెపిల్లయై యుండి వధింపబడుటకు దుర్మార్గుల చేత తీసికొనిపోబడుచుండెను. ఒక దౌర్జన్యపూరితమును,

పాపిష్ఠియైనవాడునైన బరబ్బ, నిర్దోషియని విడుదల చేయబడ్డాడు; పరిపూర్ణుడును, దేవుని పాపరహితుడైన కుమారుడునైన యేసు, శిక్ష విధింపబడ్డాడు.

*నాల్గవదిగా, క్షమాపణ మరియు జీవమను వరములను అంగీకరించువారందరికిని యేసు మరణము వాటిని ఉచితముగా అనుగ్రహించును.* యేసు ప్రక్కలో నిలబడిన బరబ్బ ఎటువంటి శిక్షనొందకయే విడుదల చేయబడుటకు ఎంపికయ్యాడు. అయితే యేసును సిలువవేయుటకు తీసికొనివెళ్లారు. భౌతిక మరణము ద్వారా యేసు బరబ్బ స్థానమును తీసికొనుట మాత్రమేగాక, ఇహమందు సమృద్ధియైన జీవమును మరియు పరలోకమందు నిత్యజీవమును సమకూర్చవలెనని, అతని కొరకును, ఇతరులందరి కొరకును ఆయన బరబ్బ స్థానమును భౌతికముగా తీసికొన్నాడు. యేసు రక్తములోనికి వచ్చుటకు ఎన్నుకొను ప్రతివాడును పాపదోషము, పాప బంధము, మరియు పాప చావు నుండి నిరంతరము స్వతంత్రులై యుండగలరు (రోమీయులకు 6).

ఆయన ఎవరి కొరకైతే మరణించునో వారందరును పాపము మరియు మరణము యొక్క నియమము నుండి స్వతంత్రులగునట్లు యేసు తనను తాను అవినీతిపరులైన న్యాయాధికారుల హస్తములకు అప్పగించుకొన్నాడు. బరబ్బ చేసిన నేరములకు అతనికి రోమా ప్రభుత్వ చట్ట ప్రకారము మరణశిక్ష విధింపబడింది. రోమా ప్రభుత్వ చట్ట ప్రకారము బరబ్బకు శిక్ష విధింపబడక వాడు స్వేచ్ఛగా జీవించునట్లు యేసుకు రోమా ప్రభుత్వ చట్ట ప్రకారము శిక్ష విధింపబడి ఆయన సిలువవేయబడ్డాడు. అతడు విడుదల చేయబడిన తరువాత, అతడు చేసిన నేరములకు శిక్ష విధింపబడిన బరబ్బ యిక ఎన్నడును తీర్పు తీర్చబడడు. అతడు చేసిన నేరములకు విధింపబడిన శిక్ష నుండి అతడు స్వతంత్రుడయ్యాడు. మరి ఎక్కువ ఉన్నతమైన స్థాయిలో పాపము మరియు మరణము యొక్క నియమము చేత శిక్ష విధింపబడిన పాపులైన ప్రజలందరి కొరకు యేసు మరణించాడు. క్రీస్తు మరణము ద్వారా, చేసిన పాపము గూర్చి పశ్చాత్తాపపడి సువార్తకు విధేయులగు ప్రతి ఆత్మ శిక్ష విధింపు నుండి స్వతంత్రమై క్రీస్తులో లభించు కృపా స్వాతంత్ర్యములో జీవించగలదు.

❖◆❖◆❖

*బరబ్బ మరియు యేసు స్థానాలు మార్చుకొన్నారు. నరహంతకుని సంకెళ్లు శాపము, అవమానము, మరియు మర్త్య వేదన నీతిమంతుడైన యేసు చేత భరించబడ్డాయి. పరిపూర్ణుడైన నజరేయుని స్వాతంత్ర్యము, నిర్దోషిత్వము, భద్రత, మరియు శ్రేయస్సు, కనీసము ఒక సదవకాశముగానైనా, నరహంతకుని భాగ్యమయ్యాయి. యేసు యొక్క సర్వహక్కులు మరియు ప్రత్యేకార్హతలు పొందుకొనుటకు బరబ్బకు ద్వారములు తెరవబడ్డాయి. యేసు తిరుగుబాటుదారుని స్థానములో నుండిన బీభత్సములన్నిటిని చేపట్టాడు. అపరాధ ప్రవృత్తిగల వాని నేరములు మరియు సిలువ నీతిమంతుని అదృష్టమయ్యాయి, మరియు యేసుకు చెందవలసి యుండిన పౌరహక్కులు మరియు మినహాయింపులన్నియు అపరాధ ప్రవృత్తిగల వాని సొత్తయ్యాయి. ఇదే విధముగా, యేసు మన స్థానమును తీసికొన్నాడు. "మనమాయనయందు దేవుని నీతి అగునట్లు పాపమెరుగని ఆయనను మనకోసము పాపముగా చేసెను" అని పౌలు చెప్పుచున్నాడు (2 కొరింథీయులకు 5:21ఎ).*